

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పండించిన పంటను నచ్చిన రైస్ మిల్లులో అమ్ముకోవచ్చని రైతులకు సూచించారు. ధాన్యం తోలిన 24 గంటల్లోపే సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మేరికమ్మ, వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, ఎఒ వేణుగోపాల్ వ్యవసాయ శాఖ సిబ్బంది, టిడిపి నాయకులు సుంకవల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులు మాయం...

- నాడు వారు.. నేడు వీరు..
- కొనసాగుతున్న ఆక్రమణల పర్వం
- అధికారంలో ఉన్నవారిదే హవా

ప్రజాశక్తి - కడియం

మండల కేంద్రమైన కడియం గ్రామంలో చెరువులు మాయమైపోయాయి. కనీసం వాటి ఆనవాళ్లు కూడా కనిపించకుండా పోయాయి. ఇప్పటికే అధిక శాతం ఆక్రమణలకు గురై కొద్దిపాటి ఆనవాళ్ళు కనిపిస్తున్న చెరువులూ ఆక్రమణలకు గురవుతున్నాయి. 'అప్పుడు మీ వంతు ఇప్పుడు మా వంతు' అన్న చందంగా ఆక్రమణల పర్వం సాగుతోంది.

కడియం గ్రామ నడిబొడ్డున సర్వే నెంబర్ 463/1 లో సుమారు 5.40 ఎకరాల విస్తీర్ణంలో రంగాచెరువు ఉండేది. అప్పట్లో తాగునీరు, వాడకం నీరు, చేపల చెరువుగా ఇది గ్రామస్తులకు ఉపయోగపడేదని స్థానిక పెద్దలు చెబుతున్నారు. కాలక్రమేణా ఆక్రమణలకు గురై, మిగిలిన కొంత భాగం గ్రామంలోని డ్రెయినేజీ నీటితో మురుగు గుంతా ఇది దర్శనమిస్తోంది. గత వైసిపి ప్రభుత్వంలో వివిధ ప్రాధాన్యత భవనాలు (సచివాలయం, ఆర్.బి.కె, విలేజ్ క్లినిక్)ల నిర్మాణాల నిమిత్తం పాలకులు 'రంగాచెరువు'ను గుర్తించి సర్వే చేయించారు. సుమారు 1.59 ఎకరాలు ఉన్నట్లు నిర్ధారించారు. స్థానిక అధికారులు చెరువులో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో, జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రత్యేక అనుమతులు పొంది నిర్మాణాలు మొదలుపెట్టారు. కొంత మేర పనులు కూడా జరిగాయి. ప్రస్తుత పాలకుల ప్రొద్భలంతో ప్రస్తుతం ఇదే రంగాచెరువులో గుట్టుచప్పుడు కాకుండా మరొక భారీ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

గతంలో గ్రామప్రజల తాగునీటికి సుమారు 10 ఎకరాల విస్తీర్ణంతో 'పెద్దచెరువు" ఉండేది. గ్రామం అంతటికీ ఈ చెరువు నీరు ఉపయోగపడేది. చెరువుగట్టుపై కొందరికి అప్పట్లోనే పొజిషన్ సర్టిఫికెట్లు అందించారు అప్పటి గ్రామ సర్పంచ్ తోరాటి సత్యనారాయణ. అప్పటి పాకలు నేడు బహుళ అంతస్తుల భవనాలుగా మారాయి. మరింత చెరువు ఆక్రమణకు గురైనప్పటికీ సజీవంగా నేటికీ కడియంలో కనిపిస్తుంది ఈ పెద్దచెరువు ఒక్కటే.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయాంలో రంగా చెరువులో నిర్మిస్తున్న భారీ కట్టడం

అలాగే వేమగిరి పంచాయతీ పరిధిలోని "పల్లిచెరువు" దగ్గరలో కడియం పంచాయతీకి సంబంధించిన సుమారు 80 సెంట్లు చెరువు భూమి ఏమైందో ఎవరికీ తెలియదు. రికార్డులో మాత్రం ఇప్పటికి చెరువుగా ఉన్నట్లు, సజీవంగా చెరువు లేనప్పటికి ఖాళీ భూమి ఉన్నట్లు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చెబుతున్నారు. ఇక మరొక చెరువు "కంకర గోతుల చెరువు" చాకలి చెరువుగా ఇది ప్రసిద్ధి. సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ఈ చెరువును రజకులు వృత్తి కోసం ఉపయోగించుకునేవారని వారు తెలిపారు. ఈ చెరువు కూడా కాలక్రమేణా ఆక్రమణకు గురైంది. అప్పట్లోనే ఈ చెరువుగట్టు పై కూడా అప్పటి గ్రామ సర్పంచ్ తోరాటి సత్యనారాయణ ప్రమేయంతో కొందరికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు సమాచారం. మరికొంత చెరువు ఆక్రమణకు గురై నిర్మాణాలు జరగాయి. మిగిలిన చెరువు(సుమారు ఎకరం)ను ఇటీవల పాలకులు గ్రావెల్ తో పుడ్చారు. అలాగే గ్రామంలోని సుబ్బారావు పేట, కెనాల్ రోడ్డు మధ్యలోగల చెరువు ఆనవాళ్లు కూడా లేకుండా కనుమరుగై పోయిందని స్థానికులు చెబుతున్నారు. అలాగే పేదల పేరిట పెద్దలు యథేచ్ఛగా ఆక్రమణలు కొనసాగిస్తున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని కొందరు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ భవనాల పేర ఆక్రమణలు

రంగాచెరువులో ప్రభుత్వ భవనాలు పేరిట ఆక్రమణలు కొనసాగుతున్నాయి. ఈ చెరువుకు సంబందించి రెవెన్యూ, పంచాయతీ అధికారులను వివరణ కోరగా కడియం గ్రామంలో ఆ పేరుగల చెరువులేదని బదులిస్తున్నారు. అలాగే గ్రామంలో ఫిజికల్‌గా (ఫీల్డులో) ఒకే ఒక్క చెరువు ఉందని అది కూడా "పెద్దచెరువు" మాత్రమేనని వారు చెబుతున్నారు. లిఖిత పూర్వకంగా అడిగితే తమకు సంబంధం లేదంటూ తప్పించుకుంటున్నారు. రెవెన్యూ వారైతే ఒక అడుగు ముందుకేసి చెరువులు తమ పరిధిలోని అంశం కాదని, పూర్తి భాద్యత పంచాయతీలదేనని చెబుతూ సుప్రీం కోర్ట్ జీవోలు చూపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, చెరువులను కాపాడి, స్థానిక ప్రభుత్వ సిబ్బంది ఉదాశీనతపై చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రకతి ప్రేమికులు కోరుతున్నారు.

గత వైసిపి హయాంలో రంగా చెరువు స్థలంలో వేసిన పునాదులు

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము, జిల్లా కన్వీనర్ రాంబాబు తదితరులు

విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ అందరి బాధ్యత

డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము

విద్యార్థి, యువజన కన్వెన్షన్ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్నో పోరాటాలతో సాధించుకున విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అందరి బాధ్యత అని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖలో నవంబర్ 1న జరిగే విద్యార్థి, యువజన రాష్ట్ర కన్వెన్షన్ కరపత్రాన్ని స్థానిక బాలోత్సవ భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాము పాల్గొని మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటు పరం చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. నాడు పెద్ద ఎత్తున ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన పోరాటాల ఫలితం విశాఖ ఉక్కును సాధించుకోగలిగామన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ ప్లాంట్‌ను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి పాలకులు దీనిపై కనీసం మాట్లాకపోవడం శోచనీయమన్నారు. 1966 నవంబర్ 1న విశాఖపట్నం పాత పోస్టాఫీసు వద్ద జరిగిన ఆందోళనలో 11 మంది పౌరులు వీరమరణం పొందారన్నారు. నాటి చారిత్రక రోజున స్మరించుకుంటూ నవంబర్ 1న విశాఖలో జరుగుతున్న విద్యార్థి కన్వెన్షన్ ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఉద్దేశపూర్వకంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల్లోకి నెట్టి, ఆ పేరుతో పరిశ్రమను ప్రయివేటు పరం చేయాలని చూడటం ఆంధ్ర ప్రజలకు ద్రోహం చేయడమేనన్నారు. విశాఖలో జరిగే ఈ కన్వెన్షన్‌కు యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వి.రాంబాబు, జిల్లా కో-కన్వీనర్లు డి.అశోక్‌కుమార్, జి.ప్రసన్న కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నాని, సాను, జోసఫ్, వెంకట్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మళ్లదొడ్డిలో కలెక్టర్, ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గుమ్మళ్ళదొడ్డిలో మంగళవారం కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి నరసింహకిషోర్ పర్యటించారు. గ్రామంలో రామాలయం వద్ద గ్రామస్తులతో చర్చించారు. ఇథనాల్ కంపెనీ వల్ల ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యుల సమక్షంలో గ్రామస్తులతో చర్చించారు. గ్రామాభివృద్ధికి కంపెనీ యాజమాన్యంతో చర్చించి సిఎస్ఆర్ నిధుల ద్వారా సహకరించే విధంగా గ్రామస్తుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్‌డిఒ కృష్ణనాయక్, కాలుష్య నివారణ మండలి సభ్యులు, కోరుకొండ సిఐ సత్య కిషోర్, ఎస్‌ఐ పవన్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని పక్కదారి పట్టించే విధంగా ఐడి లిక్కర్, సారా బట్టీలు, గంజాయి ఇతర మత్తు పానీయాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి వారిపై చర్యలు తప్పవని, ఇప్పటికే కేసులు నమోదు చేశామని కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటలో తెలిపారు. ఐడి లిక్కర్‌కు సంబంధించి 25 చోట్ల దాడులను నిర్వహించి 24 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి 21 మందిని అరెస్టు చేశారన్నారు. 5300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారని, రెండు వాహనాలను సీజ్ చేశారని తెలిపారు. డిపియల్ కు సంబంధించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 23 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. నల్లజర్ల, గోపాలపురం, దేవరపల్లి, కొవ్వూరు తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. షాపులు పొందినవారు, వాటికి అనుసంధానంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తే లైసెన్స్ రద్దు చేస్తామమని ఇప్పటికే సిఎం హెచ్చరించిన విషయాన్ని తెలిపారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. జిల్లాలో 125 మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు లాటరీ ద్వారా కేటాయించామన్నారు. మద్యాన్ని ఎంఆర్‌పి రేట్లకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆఫీసు టోల్ ఫ్రీ నెంబర్ 7093273981కు ఫిర్యాదు చేయొచ్చున్నారు.

కార్టూ'నిజం'



సమగ్ర ప్రణాళికతో పుష్కరాల నిర్వహణ

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అఖండ గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాను యూనిట్‌గా పరిగణనలోకి తీసుకొని సమగ్ర అభివృద్ధితో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి చేపట్టనున్న ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి డి.నరసింహకిషోర్, మున్సిపల్ కమిషనర్ కేతాన్ గార్గ్, ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణతో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు సుమారు 8 కోట్ల మంది యాత్రికులు వచ్చే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర కార్యాచరణపై అధికారులతో చర్చించామన్నారు. పుష్కరాలకు వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఇప్పటి నుంచే భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకున్నామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి విజన్-2047 తరహాలోనే గోదావరి పుష్కరాలు-2027కు విజనరీతో ముందుకు వెళ్తామన్నారు. నిధులను సమీకరించుకుని, సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తామన్నారు. స్నానాలాచరించేందుకు మరిన్ని ఘాట్లను అభివృద్ధి చేస్తామన్నారు. యాత్రికుల వసతి, భద్రత తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేస్తామన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, మంత్రి దుర్గేష్, ఎంపీ పురంధేశ్వరి, ఎంఎల్ఎ గోరంట్ల

ఎంపీ పురంధేశ్వరి మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా చేపట్టే పనులు శాశ్వత పరిష్కారం దిశగా నిర్వహించాలన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు మంజూరు అంశంలో తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, రాజానగరం ప్రాంతాల్లోని ఘాట్లను అభివృద్ధి చేయాలన్నారు.

కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పుష్కరాలకు సంబంధించి కోర్ ప్లాన్‌ను సిద్ధం చేశామన్నారు. వచ్చే యాత్రికులకు అనుగుణంగా బఫర్ జోన్‌ను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. స్టే హోమ్ అనే ప్రతి పాదనతో ఒకటి రెండు రోజులు విడిది ఉండేలా ప్రజలతో మమేకం అయ్యే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రోజులపాటు శిక్షణ తరగతులను చేపడతామన్నారు. శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధికి ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు.

ఎస్‌పి నరసింహకిషోర్ మాట్లాడుతూ ఘాట్లలో యాత్రికుల రాకపోకలకు సంబంధించి విడివిడిగా మార్గాలను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. యాత్రికుల వసతి కోసం సాటిలైట్ సిటీ, బస్టాండు పార్కింగ్ స్థలాలను గుర్తించామ న్నారు. ఎంఎల్‌ఎ బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాబోయే పుష్కరాలకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు కొవ్వూరు గోష్పాదాల ఘాట్ అత్యంత ప్రాధాన్యత కలిగిందని, దీనిన్ని అభివృద్ధి చేయాలన్నారు. మొత్తం కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో 26 ఘాట్లు ఉన్నాయన్నారు. రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ సీతానగరంలోని మునికూడలి ఘాట్‌ను దేవాన్ష్ ఘాట్‌గా చంద్రబాబు నామకరణం చేశారన్నారు. ఈ ఘాట్‌ను సందర్శించే విధంగా ఆధునికీకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కేతన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. ఈ సమావేశం ఆర్‌డిఒలు ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, టూరిజం ఆర్‌డి వి.స్వామినాయుడు, డిఎస్‌పిలు పాల్గొన్నారు.

హార్ట్, బెయిన్ స్ట్రోక్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్థానిక దివాన్ చెరువు విజేస్ ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్ నివారణపై మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా డెల్టా హాస్పిటల్ న్యూరో అండ్ వ్యాస్క్యులర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ నాగులకొండ, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మరెల్ల రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ఎక్కువమంది యువత హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారని తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా ఇటువంటి వాటికి గురైతే వెంటనే స్పందించి ఆలస్యం చేయకుండా స్ట్రోక్ వచ్చిన నాలుగు గంటల లోపే మెరుగైన వైద్య సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. వైద్యులు పేషెంట్‌కు స్కాన్ తీసి, పరీక్షలు చేసి రక్తం గడ్డ కట్టకుండా ఇంజక్షన్ ఇచ్చి పేషెంట్ ప్రాణాలను కాపాడే వీలుంటుందన్నారు. స్ట్రోక్ వల్ల వచ్చే పక్షవాతం వంటి వాటి బారిన పడకుండా కాపాడే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ స్ట్రోక్ బారిన పడకుండా ఉండాలంటే స్ట్రోక్ రావడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. డయాబెటిస్, మద్యపానం, మత్తు పదార్థాలు ఈ స్ట్రోక్ రావడానికి కారణం అవుతాయన్నారు. స్ట్రోక్ వచ్చిన వ్యక్తులకు వైద్యాన్ని సకాలంలో అందిస్తే వారి ప్రాణాలను కాపాడొచ్చన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ డాక్టర్లు సూచించిన సలహాలు, సూచనలు పాటించి స్ట్రోక్ బారిన పడకుండా జీవన శైలిలో మార్పు తెచ్చుకోవాలన్నారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.నిరూప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి నలుగురిలో ఒకరు ఈ స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో యువతకు ఎక్కువగా స్ట్రోక్స్ వస్తున్నాయన్నారు. యువత ఎక్కువగా మొబైల్స్‌కి బానిసై శారీరక వ్యాయామం తగ్గి అధిక బరువు పెరుగుతున్నారన్నారు. అనారోగ్యమైన ఆహారపు అలవాట్లు కారణంగా ఇటువంటి స్ట్రోక్స్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులు ఈ విషయాలను గుర్తించి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ కె.శ్రీనివాస్, ఎన్‌ఎస్-ఎస్ పిఒ డాక్టర్ బి.సునీల్‌కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథులను సత్కరిస్తున్న యాజమాన్యం

పలు చోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- గోకవరం, పెరవలి, కడియం

జిల్లాలో పలుచోట్ల మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. గోకవరం మండలంలోని తంటికొండ, గాదెలపాలెంలో ఎఒ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖరీఫ్‌కు సంబంధించి ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మట్టి నమూనాలు సేకరించిన రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమాలో రబీ 2024 నుంచి వరి పంట నాటే రైతులు ఎకరాకు రూ.630, మొక్క జొన్నకు ఎకరాకు రూ.540, జీడిమామిడి రైతులు ఎకరాకు రూ.1,500 చొప్పున ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాలన్నారు. జీడిమామిడి ప్రీమియం చెల్లించడానికి నవంబర్15, మొక్కజొన్నకు డిసెంబర్15, రబీ వరి పంటకు డిసెంబర్ 31లోగా ఈ ప్రీమియం చెల్లించాలన్నారు. భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సాగర్ మాట్లాడుతూ గ్రామసభల్లో రైతులు మూటేషన్స్ పెట్టు కోవాలన్నారు. ఆధార్‌తో పొలాలు లింక్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెరవలి మండలం కానూరు తీపర్రు గ్రామాల్లో ఎఒ ఎ.మేరికిరణ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. దాళ్వా వరి రకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ మసారమ్మ, విహెచ్ఎలు, రైతులు పాల్గొన్నారు.

కడియం మండలం పొట్టిలంక, దామిరెడ్డిపల్లిలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోందిని నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఒ ద్వారకాదేవి, హెచ్ఒ సుధీర్‌కుమార్, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న కిమ్స్ ఛీఫ్ కార్డియాలజిస్ట్ రామరాజు

పోలీసులకు వైద్య సేవలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా పోలీస్ శాఖ, కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 22 రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు శిబిరంలో వైద్యసేవలు అందించారు. జాంపేటలోని పోలీస్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును ఎస్‌పి డి.నరసింహకిషోర్ ప్రారంభించారు. ఆయన స్వయంగా రక్తదానం చేశారు. కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ సిఇఒ, ఛీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్ఎస్.రామరాజు, కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణరామ్మోహన్, జాయింట్స్ ఆర్థోపెడిక్స్ సర్జన్ డాక్టర్ ఆనంద చౌదరి, కేన్సర్, యూరాలజీ, న్యూరాలజీ,న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనిక్, కార్డియాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆంకాలజీకి సంబంధించి వైద్యులు వైద్యసేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.

ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే ఉద్యోగం పోలీసు ఉద్యోగం అన్నారు. కావున ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే విధులను సమర్థవంతంగా నిర్వహించగలమన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఈ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించామని తెలిపారు. క్యాంపు నిర్వహించిన డాక్టర్ దీపక్‌కు ధన్యవాదాలు తెలిపారు. సుమారు 400 మంది పోలీసులు, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి(లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకటసుబ్బరాజు, డిఎస్‌పి(ఎఆర్) రవికుమార్, ఎస్‌బి సిఐ అనసూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాళ్లపూడిలో మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం తాళ్లపూడిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు గోకవరపు బాబులు తెలిపారు. సంఘం గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ రావు ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. రాజమహేంద్రవరానికి చెందిన రాయల్ హాస్పిటల్ వైద్యులు, డాక్టర్ మోహన్ డయాబెటిస్ సెంటర్, గౌతమీ నేత్రాలయం, రమా డెంటల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. స్త్రీ సంబంధిత వ్యాధులు, జనరల్ పరీక్షలు, షుగర్, కంటి, దంత సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

ఉండ్రాజవరం : బూత్ లెవెల్ అధికారుల వద్ద తనిఖీ నిమిత్తం, ముసాయిదా ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేసినట్లు ఆయన తెలిపారు. ఓటర్లు తనిఖీ చేసుకోవచ్చని, ఏవేని ఆక్షేపణలు ఉంటే ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, లేదా తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలకు డిసెంబర్ 24లోగా తెలియజేయాలన్నారు.

గోకవరం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్‌గా జయకుమార్

గోకవరం : గోకవరం మండలం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్‌గా వై.జయకుమార్ ఉద్యోగ బాధ్యతల స్వీకరించారు. జయకుమార్ రంపచోడవరం ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ నుంచి బదిలీపై గోకవరానికి వచ్చారు. ఇంత వరకూ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన సిహెచ్.శివగోపాల్ సీతానగరం మండలానికి బదిలీ అయ్యారు.

నేరాలు ఘోరాలు

పుష్కర కాలువలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారున ఉన్న పుష్కరకాలంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కాలువలో పడిన ఇనపాల ధర్మరాజు(30) మృతదేహాన్ని బయటకు తీశారు. సోమవారం రాత్రి పెద్ద చెరువు వద్ద పొలంలోకి వెళ్లేందుకు ఆక్విడెక్ వాల్ దాటుతుండగా, పుష్కర కాలవలో ప్రమాదవశాత్తు పడిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటనా ప్రాంతాన్ని సిఐ వైఆర్‌కె.ప్రసాద్, ఎస్ఐ శివనాగు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

భార్యాభర్తలపై వ్యక్తి దాడి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యర్రగురువు గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తి మంగళవారం భార్యాభర్తలపై దాడికి పాల్పడ్డాడు. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. గతంలో గంజా సత్యనారాయణ, గంజా రాధాకృష్ణ కుటుంబాల మధ్య గతంలో పాత కక్షలు ఉన్నాయి. అయితే మంగళవారం రెండు నివాసాల సరిహద్దులో ఉన్న కొబ్బరి చెట్టు ఆకు గంజా సత్య నారాయణ ఇంటిపై వాలింది. దీంతో రెండు కుటుంబాల వారి మధ్య మాటామాటా పెరిగింది. గంజా రాధాకృష్ణ కోపోద్రిక్తుడై అక్కడ ఉన్న గంజా సత్య నారాయణ దంపతులు పైదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో సత్యనారాయణ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతని భార్య స్వల్పంగా గాయపడింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గాయపడిన భార్యాభర్తలను యానాం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడు జి.రాధాకృష్ణను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఐ.పోలవరం ఎస్ ఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

అక్రమ బాణసంచా నిల్వలపై కేసు

ప్రజాశక్తి- మామిడికుదురు

ఒక ఇంటో నిల్వ ఉంచిన అక్రమ బాణాసంచా నిల్వలను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. నగరం మొల్లేటి వారి మెరకలో మొల్లేటి మోహన సతీష్ ఇంటిలో ఈ విధమైన జాగ్రత్తలు తీసుకోకుండా, అనుమతులు లేకుండా అక్రమ బాణసంచా నిల్వలు ఉంచారు. నగరం పోలీ సులు అక్రమ బాణసంచా నిల్వలపై మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో రూ. 35వేలు విలువగల సరుకు సీజ్ చేసి బాణసంచా నిల్వఉంచిన వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ చైతన్య కుమార్ తెలిపారు.

బాణసంచా సామగ్రి స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

అనధికారికంగా నిల్వచేసిన బాణసంచాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు గొల్లపాలెం ఎస్ఐ మోహన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని కోలంక గ్రామంలో రెండు ప్రదేశాల్లో బాణసంచాను నిల్వ చేసినట్లు అందిన సమాచారంతో దాడి చేసి రూ.48,500 విలువ గల బాణసంచాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాణాసంచా అనాధికారికంగా ఎక్కడైనా కొనుగోలు అమ్మకాలు జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పెరవలి

ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి చెందడంతో, మృతిని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నిడవోలు సిఐ తిలక్, ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పెరవలి మండలం కొతపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన వరసాల నాగరాజు(40) కుటుంబ తగాదాల నేపథ్యంలో భార్యాపిల్లలకు దూరంగా ఉంటున్నారు. తల్లితో కలిసి జీవిస్తున్నాడు. నాగరాజు, ఏలూరి ప్రసాద్ స్నేహితులు. ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం ఏలూరి ప్రసాద్ నాగరాజు ఇంటికి వచ్చాడు. నాగరాజు జేబులో రూ.300 తీసుకుని వెళ్లిపోయాడు. డబ్బులు విషయమై అడగడానికి గ్రామంలో పంచాయతి చెరువు వద్ద ఉన్న ప్రసాద్ దగ్గరకు నాగరాజు వెళ్లాడు. డబ్బులు విషయమై ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రసాద్ దాడిలో నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానిక ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు అతన్ని తీసుకెళ్లారు. 28న పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. నాగరాజు తల్లి వరసాల దానమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఐదు కేసులు నమోదు చేసినట్లు కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పట్టుబడిన వారిపై చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఈ డ్రైవ్‌లో అడిషనల్ ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

40 పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఖండవల్లిలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణ సంస్థ, జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ పెంటపాడు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 40 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు పశు సంస్థ జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ ఎస్.సత్యనారాయణ, విశిష్ట అతిథిగా ఉపసంచాలకులు డాక్టర్ జి.జేసురత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు 21వ పశుగణన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు అనంతరం పశుగణన ప్రాముఖ్యత గురించి పాడి రైతులకు వివరించారు. వివిధ ప్రభుత్వ పథకాలు వాటి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు ఆరోగ్య సంస్థ ఉప సంచాలకులు, సహాయ సంచాలకులు డాక్టర్ వి.రుషి ప్రసాద్, సర్పంచ్ పులిదిండి నాగరాజు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రవివర్మ, వైస్ ప్రెసిడెంట్ అతికాల శ్రీను, ఎంపిటిసి సభ్యులు బి.వెంకటేశ్వర్లు పశు వైద్యులు డాక్టర్ చరణ్, డాక్టర్ సల్మా, డాక్టర్ శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

వర్కుషాపులో మాట్లాడుతున్న డాక్టర్ తరుణ్

సర్వైకల్ కేన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని డిటిసిఒ డాక్టర్ వసుంధర అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికార విభాగం, యూత్ రెడ్ క్రాస్, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ రాజమండ్రి రివర్ సిటీ, జిఎస్‌ఎల్ ట్రస్ట్ కేన్సర్ హాస్పిటల్ సహకారంతో వివిధ రకాల కేన్సర్లపై వర్కుషాపును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌ఎల్ హాస్పిటల్‌కు చెందిన కేన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ తరుణ్, డాక్టర్ ఆనందరావు, డాక్టర్ దీపక్, డాక్టర్ ప్రవీణ్, డిటిసిఒ వసుంధర పాల్గొన్నారు. బ్రెస్ట్, సర్వైకల్ కేన్సర్ కారకాలు, చికిత్స, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోటరీ క్లబ్ రాజమండ్రి రివర్ సిటీ రొటేరియన్ వి.భాస్కరరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ నాలం నరసింహారావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. మధ్యాహ్నం ఇండియన్ కేన్సర్ సొసైటీ ఢిల్లీ నుంచి డాక్టర్ చంద్ర రేఖ గుల్బానీ, ఎస్.అరుణఉమ్మత్ రొమ్ము, గర్భాశయ కేన్సర్‌పై వివరించారు. జిఎస్‌ఎల్ ట్రస్ట్ కేన్సర్ హాస్పిటల్ అంకాలజిస్ట్ విభాగం వారు కళాశాలలో 100 మంది అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులకు కేన్సర్ స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.సురేఖ, జి.రవితేజ, డాక్టర్ బి.ప్రతిమ, డాక్టర్ జె.సురేష్, డాక్టర్ వి.దుర్గాలక్ష్మి, డాక్టర్ బి.భవాని, డాక్టర్ ఎ.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-గోకవరం

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ

గోకవరం ఠాణా ఇరుకు వంతెనతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని దానికి త్వరలోనే పరిష్కారం చూపుతామని జగంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరం- విజయనగరం జాతీయ రహదారి-516 గోకవరం మీదగా వెళుతున్న తరుణంలో ట్రాఫిక్ కష్టాలు మరింత ఎక్కువ య్యా యన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కూటమి నాయకులతో కలిసి ఆయన వంతెనను పరిశీలించారు. ఆర్ అండ్ బి అధికారులతో చర్చలు జరిపారు. గోకవరం మీదుగా జాతీయ రహదారి నిర్మా ణం అవుతున్న కారణంగా 1905లో నిర్మించిన ఈ వంతెన ప్రయాణాలకు ఇబ్బందిగా ఉందన్నారు. ఈ వంతెనను నూతనంగా నిర్మించాల్సి ఉందన్నారు. కార్య క్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ వద్దకు ఎత్తిపోతల పథకం పంచాయితీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

రైతు సంఘం పేరుతో సుమారు రెండు దశాబ్దాలకు పైగా ఒకే వ్యక్తి చేతిలో ఉన్న వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం కమిటీని మార్పు అయినా చేయాలి లేదా ఎన్నికలు అయినా నిర్వహించాలంటూ ఆయకట్టు పరిధిలోని రైతులు పార్టీలకతీతంగా మంగళవారం కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావును కలిశారు. ఈ కమిటీ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంఎల్‌ఎ, నియోజకవర్గనాయకులు మద్దిపాటి శివరామకృష్ణ వద్ద ఏకరువు పెట్టారు. అప్పటి ఎంఎల్‌ఎ కృష్ణబాబు ఆశీస్సులతో ఏర్పాటైన వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం కమిటీ కోర్టు స్టేతో నేటికీ కొనసాగుతూ తమని ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు వాపోయారు. రెండు దశాబ్దాల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా కమిటీ మార్చలేదన్నారు. ఒక వ్యక్తి తనకు నచ్చిన వ్యక్తులతో కమిటీ నిర్వహిస్తూ రైతుల బాగోగులు పట్టించుకోవట్లేదన్నారు. ఎంఎల్‌ఎను కలిసిన వారిలో కాకర్ల శ్రీను, గన్నిన సత్తిబాబు, తైలం పోసారావు, అన్నమరెడ్డి సత్తిబాబు, సూలా పోసియ్య, ఉప్పులూరి రమేష్, మద్దుకూరి శంకరం, జగదీష్, తైలం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు కృషి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి శానిటేషన్ హెల్త్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీములు మరింత ఎక్కువగా తనిఖీలు నిర్వహించాలని, పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులను కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శానిటేషన్ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. వర్కర్ల హాజరును పెంచాలని, 100 శాతం హాజరు ఉండేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్‌ను విరివిగా వినియోగించేవారికి జరిమానాలు వేయాలన్నారు. మెయిన్ రోడ్లపై చెత్తను వేయకుండా చూడాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు. దోమల వ్యాప్తికి అవకాశము లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫాగింగ్, స్ప్రేయింగ్ షెడ్యూల్ ప్రకారం జరగాలన్నారు. ప్రతి వార్డులో తిరిగి శానిటేషన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని సూపర్‌వైజర్లను ఆదేశించారు.

చంద్రయ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి -దేవరపల్లి

గోదావరి జిల్లాల మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడు, 1879 రంప విప్లవ నాయకుడు ద్వారబంధాల చంద్రయ్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు ఎంపీ పురంధేశ్వరిని కోరారు. మంగళవారం ఎంపీని కలిసి చంద్రయ్య చరిత్రను తెలిపే పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ద్వారబంధాల చంద్రయ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు మధు అనిశెట్టి, దేవరపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కట్నం గణేష్, దేవరపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చప్పటి శివనాగప్రసాద్, నాని, సతీష్ పాల్గొన్నారు

విధిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి- కడియం

ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలని ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న సూచించారు. మండలంలోని వేమగిరి జాతీయ రహదారి కూడలి వద్ద మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువ మంది హెల్మెట్ లేకుండా, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారన్నారు. అటువంటి వాహనదారుల్ని గుర్తించామన్నారు. యువత, మైనర్లు రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నారన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటుగా వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ప్రతిఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు.

వికెవి ప్రభుత్వ కళాశాల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట వికెవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో 'ఆధునిక సమాజంలో పోలీసుల పాత్ర' అనే అంశంపై మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు తెలిపారు. కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర కళాశాలను సందర్శించి మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం వీరిని జిల్లా స్థాయి లో నిర్వహించనున్న పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.సత్యనారాయణ కెఎస్ఎన్.ప్రసాద్, డి.కావ్య, ఎంవివి.జానకిరామ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.20,100 విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

దాతకు చిత్రపటం అందిస్తున్న అర్చకులు

అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి దాత విరాళం మంగళవారం అందజేశారు. నిడదవోలు మండలం మునిపల్లి గ్రామానిక చెందిన దొడ్డపనేని భారతి కుటుంబ సభ్యులు విఘ్నేశ్వర స్వామిని దర్శించికుని ఆలయంలో పూజలు చేశారు. అనంతరం నిత్యాన్న దాననిధికి రూ.20,100 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.

రామచంద్రపురం ఆర్‌డిఒగా దేవరకొండ అఖిల

ప్రజాశక్తి - రామచంద్రపురం

దేవరకొండ అఖిల

రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా దేవరకొండ అఖిల నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె మంగళవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా చీరాల నుంచి ఆమె బదిలీపై రామచంద్రపురం వచ్చారు. అంతకుముందు ఇక్కడ పని చేసిన ఆర్‌డిఒ కైసర్ భాను తాడేపల్లికి బదిలీ అయ్యారు. .

మురమండలో వైద్యశిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి- కడియం

సీజనల్ వ్యాధుల్లో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు మంగళవారం మురమండలో వైద్య శిబిరాన్ని నిర్వహి ంచారు. కడియపులంక పిహెచ్‌సి వైద్యులు ఎన్.జెస్సీసుప్రియ ఆధ్వర్యంలో 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో ఉన్న ఇద్దరిని గుర్తించి, డెంగీ, మలేరియా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్తిపాటి రామారావుచౌదరి, వట్టికూటి జానకిరామయ్య, అయినవిల్లి వెంకటేశ్వర్లు, దేవళ్ల రామ్మోహనరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్.సత్యనారాయణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

అవినీతి రహిత భారతదేశమే లక్ష్యం

ప్రజాశక్తి - కడియం

లంచం తీసుకున్న, ఇచ్చినా నేరమనే సంగతి అందరూ గ్రహించాలని, అవినీతి రహిత భారతదేశమే అందరి లక్ష్యం కావాలని కడియం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆర్.సుభాష్ అన్నారు. కడియం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం టి.సత్య నారాయణ అధ్యక్షతన మంగళవారం అవినీతికి వ్యతిరేకంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అవినీతిలో దేశం 96వ స్థానంలో ఉందన్నారు. అవినీతి రహిత భారత దేశంగా తయారు చేయాల్సిన బాధ్యత అం దరిపైనా ఉంద న్నారు. ఈ మేరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ, పి.శ్రీవెంకటదుర్గ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. విజేతలకు నవంబర్ ఒకటిన బహుమతులు అందజేస్తామని బ్యాంక్ మేనేజర్ సుభాష్ తెలిపారు. ఉపాధ్యాయులు బి.సువర్ణవేణి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి - తాళ్లపూడి

తమ సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తున్న దాతల ఔదార్యం మరువలేనిదని దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధి ప్రత్తిపాటి అబేద్నగో అన్నారు. విజయవాడలో సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కృత్రిమ అవయవాల మెజర్మెంట్ క్యాంపునకు ఉభయగోదావరి జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది వికలాంగులను తీసుకెళ్లామన్నారు. దీనికి పలువురు దాతలు సహకరించారని తెలిపారు. ప్రత్యేక బస్సులో వికలాంగులను తరలించామన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత కానూరు జట్టు

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లిలో సైపరెడ్డి గిరిధరరావు స్మారక క్రికెట్ టోర్నీ విజేతగా కానూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల జట్టు నిలిచింది. సర్వోదయ హైస్కూల్లో ఈ టోర్నీని నిర్వహించారు ఈ సందర్భంగా విజేతలను సర్పంచ్ భావన మధుపూర్ణచంద్, హెచ్‌ఎం రామాంజనేయులు, ఎస్‌ఎంసి చైర్మన్ మెల్లిమి శ్యామ్‌సుందర్, వైస్ చైర్ పర్సన్ ఎం.శ్రీలక్ష్మి, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం విజయకుమార్ తదితరులు అభినందించారు

పలు చోట్ల రెవెన్యూ గ్రామసభలు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆలమూరు తహశీల్దార్ కెజె. ప్రకాష్ బాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మంగళవారం పలు చోట్ల రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు.

ఆలమూరు: రైతులు తమ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ సభలను తప్పక సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు అన్నారు. బడుగువానిలంక పంచాయతీ వద్ద ఆయన ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ మంగళవారం నిర్వహించారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై 30 ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. అలాగే 20 ఫిర్యాదులు మాత్రం మా భూములు నదీపాదంలో కలిసిపోయాయని చెబుతున్నారని వాటికి సర్వే చేయించి అందజేయవలసిందిగా రైతులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఐదు రకాలుగా ఉన్నాయన్నారు. అవి జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ మ్యుటేషన్, విస్తీర్ణం నందు వ్యత్యాసం, సర్వేనెంబర్ కొర్లేషన్ సవరణగా ఉన్నాయి. వీటి కొరకు ఫిర్యాదు దారులు దరఖాస్తుల రూపంలో అందజేయగా స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు, ఆర్ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి ఎం.విజయారెడ్డి, గ్రామ వీఆర్వోలు, సర్వేయర్లు, పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వినియోగించుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. మంగళవారం మండలంలోని వాకతిప్ప గ్రామపంచాయతీ కార్యాల వద్ద గ్రామ సర్పంచ్ కొరిపెల్ల వెంకట నాగ స్రవంతి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ సర్వే లో లోపాలు న్నట్లయితే రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ గ్రామ సభలో రైతుల నుంచి వివిధ సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కుంచే ప్రసన్నకుమార్, గ్రామ విఆర్‌ఓ ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్దలు, రైతులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

వాకతిప్ప గ్రామ సభలో మాట్లాడుతున్న తహశీల్దార్ పి.చిన్నారావు

అర్జీలు స్వీకరించిన అధికారులు

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పునరుద్ధరించిన నీటి వినియోగదాల సంఘాలు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిం చాలని ఆయా శాఖల సిబ్బందిని జెసి టి.నిషాంతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని గోదావరి భవన్‌లో నీటి వినియోగ దారుల సంఘ ఎన్నికలపై అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. జెసి మాట్లాడుతూ భూ యజమానులు గుర్తింపు ఓటరు జాబితా తయారీ మొదటి స్థాయిలో నీటి వినియోగదారుల సంఘా లు ఎన్నికలు రెండవ దశలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఎంపిక మూడో దశలో ప్రాజెక్ట్ కమిటీ ప్రక్రియలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలపై క్షుణ్ణంగా అవగాహన పెంపొందించుకుని ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. మండపేట తహశీల్దార్ తేజేశ్వరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఓ వి.మదన్మోహన్‌రావు, ఆర్‌డిఒ కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, వివిధ శాఖకు చెంది ఎన్నికల నిర్వహణకు నియమించిన అధికా రులు సిబ్బంది పాల్గొ న్నారు.

ఇవిఎంల గొడౌన్‌లో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరంరూరల్

స్థానిక ఎఫ్‌సిఐ గొడౌన్‌లో భద్రపరిచిన ఇవిఎంల గొడౌన్‌ను ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్‌తో కలిసి కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిసి కెమెరాలను పరిశీలించారు. పోలీస్ భద్రత, సెక్యూరిటీపై ఆరా తీశారు. అనంతరం రిజిస్టర్‌లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట రాజకీయ పార్టీలు ప్రతినిధులు, అధికారులు ఉన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు.

అనధికారికంగా మద్యం విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - గోపాలపురం

అనధికారికంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని తొక్కిరెడ్డిగూడెం, కొవ్వూరుపాడులో అనధికారంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై దాడుల నిర్వహించి 19 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ శోభనాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌పై టపాసులు తీసుకెళ్తుండగా పేలుడు

ప్రజాశక్తి-నల్లజర్ల

మోటార్ సైకిల్‌పై బాణసంచా సామగ్రిని తీసుకెళ్తుండగా మార్గమధ్యలో పేలిపోయాయి. ఈ ప్రమాదంలో బైకు పూర్తిగా ధ్వంసమైంది. బైకుపై వ్యక్తి ప్రాణాలతో బయట పడ్డాడు. ఈ ఘటన వీరవల్లి టోల్ ప్లాజా వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పోలవరానికి చెందిన ఓ వ్యక్తి బాణసంచాను సంచిలో వేసుకుని బైకు సైడ్‌హుక్‌కు తగిలించి నల్లజర్లలోనికి బంధువుల ఇంటికి బయలు దేరాడు. నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజా వద్దకు వచ్చేసరికి మోటార్ సైకిల్‌కి ఉన్న సైలెన్సర్ వేడికి సంచిలోని మందు గుండు సామగ్రి పేలిపోయింది. దీంతో బైకుపై వ్యక్తి బండి వదిలి పక్కకు తప్పుకుని ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈ పేలుడులో బైకు పూర్తిగా ధ్వంసమైంది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామంలో 11 కెవి నూతన టౌన్ ఫీడర్ పనుల నిమిత్తంఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని ట్రాన్స్‌కో ఎఇ నారాయణఅప్పారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

CHANGE OF NAME

I, SUBRAHMANYAM DINTAKURTI, S/o. NARAYANA, D.No. 79-18-18/1, Omkar Street, Tilak Road, Rajahmundry Urban, E.G.District, A.P. I have changed my name from **DENTAKURTHI SUBRAHMANYAM** (Old Name) to **SUBRAHMANYAM DINTAKURTI,** (New Name). Hence forth Iam being called **SUBRAHMANYAM DINTAKURTI,** S/o. Narayana for all purpose.

సర్టిఫికెట్లు పోయినవి

అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగికి చెందిన ముంగారి ఆశిష్ పౌల్, తండ్రి: శ్రీనివాసరావు అనే నాకు చెందిన పదో తరగతి మార్కులు జాబితా నెంబర్: 2008135352 మరియు ఇంటర్ మార్కులు జాబితా నెంబర్: 2203228278, ఒరిజినల్ సర్టిఫికెట్లు 21-10-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్‌కు తీసుకురాగా పోయినవి. ఆచూకీ తెలిసినవారు ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు.

ముంగారి ఆశిష్
తండ్రి: శ్రీనివాసరావు, జడ్డంగి
రాజవొమ్మంగి మండలం
సెల్: 94928 28081

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
I.A. No. 634 of 2024 in O.S. No. 12 of 2024

Between:
1. Gottumukkala Venkata Sathya Siva Durga Deepak Chakravarthy, S/o. Prabhakar, D.No. 4-2-1, KNF Road, Amalapuram.
2. Gottumukkala Sravani, W/o. Venkata Sathya Siva Durga Deepak Chakravarthy, D.No. 4-2-1, KNF Road, Amalapuram.

...Petitioners/ Plaintiff

Vs

Veerabhadra Sri Ravikanth, S/o. Veerabhadra Janardhan Gupta, Hindu, Doctor, age 43 years, D.No. 5-193/102, Kamanagaruvu, Amalapuram Rural Mandal - 533 201

...Respondent/ Defendant

The above named petitioners/ plaintiffs has instituted the above I.A. No. 634 of 2024 seeking attachment of property and O.S. No. 12 of 2024 for recovery of the suit amount against you, and the same stands posted **to 29-11-2024 at 10.30 AM** for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble Court//

D.V.V.S.MURTHY
Advocate, Amalapuram
Cell: 9848344577
Amalapuram
Dt.19-10-2024

మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.34/2023 in O.S. 262/2019

Between
తమిలిశెట్టి భవానిరెడ్డి ... వాది / DHr
మరియు
కోశెట్టి అప్పారావు ... ప్రతివాది / JDr

To
కోశెట్టి చిన అప్పారావు @ అప్పారావు, S/o. అమ్మోరు, 60 సం॥లు హిందు, C/o. ఆర్. సుచరిత, డోర్ నెం. 69-1-29/2, 1వ అంతస్తు, గణపతి వైన్స్ వెనుక, దేవి నగర్,-2, న్యూ గైగోలుపాడు, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం

పై నెంబరు E.P. గ్రంథమునకు సంబంధించి JDr యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది. 5-11-2024**వ తేదీ వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆ రోజు **ఉదయం గం.10.30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీరు సంజాయిషీ దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

R.V. Ramana Rao,
Advocate, Pithapuram
కాకినాడ
28-10-2024

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు Kolli Visalakshmi, W/o.(Late) Kolli Koteswara Rao, SBI Colony, Rajendra Nagar, కాకినాడ నివాసి, ఇచ్చిన వివరణ ప్రకారం ది.15-10-2024వ తేదీన ఉదయం సుమారు 10 గంటల సమయంలో నా క్లయింటు వారి ఇంటి నుండి రమణయ్యపేటలో గల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు ఆటోలో వెళుతున్న సమయంలో ఆమె చేతిలో ఉన్న చందన బ్రదర్స్ చేతి సంచి మార్గ మధ్యలో ఎక్కడో పోయినది. ఆ సంచిలో వారి యొక్క భర్త గారు అయిన (Late) Kolli Koteswara Rao గారికి చెందిన కాకినాడ రూరల్ మండలం, రామేశ్వరం గ్రామ పంచాయతీకి చెందిన పాత సర్వే నెం.62/1, టౌన్ సర్వే నెం.64/2లో గల ఖాళీ స్థలం చ.గ.318లు యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.1876/1988 మరియు ఇతర కాగితాలు వున్నవి. వాటి గురించి ఆమె ఎంత వెదికినా దొరకలేదని తెలియ జేసినారు. ఆ ఒరిజినల్ దస్తావేజులు వారికి ముఖ్యమై వున్నందున ఇది ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

విడియాల శివప్రసాద్, అడ్వకేట్
మెయిన్‌రోడ్, రాయుడుపాలెం,
కాకినాడ రూరల్ మండలం.
కాకినాడ
తేది:29-10-2024
సెల్: 99487 51642

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 884/2022

Between:
State Bank of India, R.A.S.M.E.C.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. wing *...Plaintiff*

AND

Pedaprolu Satyaveni Durga, D/o. V.Venkateswara Rao, D.No. 19-3-14, Ramachandrarao peta, Rajahmundry, East Godavari District *...Defendant*

పై నెంబరు దావాలో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుజాత, అడ్వకేట్
రాజమండ్రి
ప్రకాష్‌నగర్, రాజమండ్రి
29-10-24
సెల్:8317648715